క్లుప్తంగా

బీజేపీలో చేరిక



కండువా కప్పుతున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు శనివారం బీజేపీలో చేరారు. జిల్లాకేంద్రంలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారికి కండువా కప్పారు. దిలావర్‌పూర్ మండల పీఏసీఎస్ డైరెక్టర్ పల్లె సుధాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొత్తిమీరి గంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పల్లె నర్సారెడ్డి, అట్పోలి నరేశ్‌రెడ్డి, వార్డు మెంబర్లు పసుల రాజు, కోడె నరేశ్, మామడ మండలం పోతారానికి చెందిన 50 మందికి పైగా యువకులు, నర్సాపూర్ మండలం రాంపూర్ యువకులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ముత్యంరెడ్డి, తక్కల రమణరెడ్డి, శైలేశ్వర్, వీరేశ్, అల్లం భాస్కర్, నాయకులు గోవింద్‌రెడ్డి, అర్జున్, ఎర్రోళ్ల మురళి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా అన్నభావు సాఠే జయంతి



సాఠే చిత్రపటం వద్ద పూజల్లో నాయకులు

తానూరు: మండలంలోని బోరిగాం, బోల్సా గ్రామాల్లో సాహిత్యరత్న అన్నభావు సాఠే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాఠే చిత్రపటం వద్ద నాయకులు పూజలు చేశారు. అనంతరం జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నభావు సాఠే తాలూకా అధ్యక్షుడుఉత్తం బాలేరావ్, మాజీ ఎంపీపీ బాలేరావ్ లాలు, మాజీ కోఆప్షన్ సభ్యుడు చంద్రకాంత్ యాదవ్, నాయకులు గంగాధర్, సాయినాథ్, భోజన్న తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఎంపీడీవో వనజ

నర్సాపూర్(జి): పంద్రాగస్టు రోజున మంత్రి ఐకేరెడ్డితో నర్సాపూర్(జి) ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ రాంరెడ్డిని జీపీ కార్యాలయంలో ఎంపీడీవో అల్లాడి వనజ, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ శనివారం సన్మానించారు. జెడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, నాయకులు కొండ్ర రమేశ్, గోపిడి గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి ఉన్నారు.

నేడు పొన్కల్‌లో సమావేశం

మామడ: పొన్కల్ మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకుడు కొరిపెల్లి సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పది గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వీడీసీ, జేఏసీ, యువజన సంఘాల సభ్యులు, అన్ని పార్టీల నాయకులు హాజరుకావాలని కోరారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

కష్టపడి చదవాలి

కుంటాల: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జీవీ రమణారావు పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు తన వంతుగా ఉచితంగా బస్ పాసులను శనివారం అందజేశారు. కళ్ల కలక సోకిన వారికి ఐ డ్రాప్ మందులను పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

రెండోవిడత గొర్రెల పంపిణీ

ముథోల్: మండలంలోని వెంకటాపురంలో రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 24 యూనిట్ల గొర్రెలను జెడ్పీటీసీ సూర్యం రెడ్డి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ సాయినాథ్, ఎంపీటీసీ గంగాధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.జి గంగాధరయ్య, సహాయ సంచాలకులు డా.సురేష్, డా.ఎస్, రవీందర్, ముథోల్ పశువైద్యాధికారి డా.జి.రాజేశ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కుంటాల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణారావు పేర్కొన్నారు. మండలంలోని ఓలా, కుంటాల, కల్లూర్ కస్తూర్బా పాఠశాలలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సతీశ్‌కుమార్, నరేశ్ కుమార్ పాల్గొన్నారు.

ఊరూరా కోటి వృక్షార్చన

- మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు



భైంసా: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా: భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. హరితహారాన్ని పండుగలా నిర్వహించి మొక్కలు నాటి నీరుపోశారు. భైంసా మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ఇంటి ఆవరణలో, ఖాళీస్థలాలు, రోడ్లకు ఇరువైపులా, చెరువుగట్ల వెంబడి మొక్కలను నాటాలని సూచించారు. శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని అధికారులు చేరుకోవాలన్నారు. ఎంపీపీ కల్పన, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో గోపాల కృష్ణరెడ్డి, సర్పంచ్ రాజన్న, పోలీసులు ఉన్నారు.

మామడ: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్, ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్, వైద్యాధికారులు అరుణ్, సమంత్ ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలోని సంపద వనంలో తహసీల్దార్ ఎం.రాజేశ్వరి మొక్కలు నాటారు. ఎంపీపీ అలెగ్జాండర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎఫ్ఆర్వో అనిత, ఎంపీవో ఉపేందర్, ఇరిగేషన్ ఈఈ విఠల్, డీఈ భోజదాసు, ఏపీవో జయదేవ్, సర్పంచ్ అనూష, ఉప సర్పంచ్ ఆజాం ఉన్నారు.

నర్సాపూర్(జి): స్థానిక 30 పడకల సామాజిక ఆసుపత్రి ఆవరణలో సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్న రామయ్య మొక్కలు నాటి నీరు పోశారు. ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, ఎంపీడీవో వనజ, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తానూరు: భోసి, తానూరు గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్ మొక్కలు నాటి నీరు పోశారు. గ్రామాల్లో సర్పంచులు, ఉపాధ్యాయులు విద్యార్థులు హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. ఎల్వి పాఠశాల హెచ్ఎం భూమన్నయాదవ్, సర్పంచ్‌లు విఠల్, ఆనంద్ ఉన్నారు.



లక్ష్మణచాంద మండలం రాచాపూర్‌లో..



మామడలో మొక్క నాటుతున్న డీఎంహెచ్‌వో

లోకేశ్వరం: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మొక్కలు నాటారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీడీవో సోలమాన్‌రాజ్, ఏఎస్సై దిగంబర్, నాయకులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మొక్కలతోనే మానవ మనుగడ అని ఎంపీపీ అడ్వాల పద్మ, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి అన్నారు. రాచాపూర్‌లో స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. సహకార జూనియర్ కళాశాలలో ఎంపీవో నసీరుద్దిన్, సర్పంచ్ ముత్యం రెడ్డి, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీటీసీ రమా, సర్పంచ్ బొర్రవ్వ, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ శ్రీలత పాల్గొన్నారు.

సోన్: పాతపోచంపాడ్‌లో జెడ్పీ సీఈవో సుధీర్ కుమార్, సోన్ ఉన్నత పాఠశాలలో డీఈవో రవీందర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఆర్డీవో రత్నకల్యాణి, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కలీల్, ప్రిన్సిపాల్ హమీద్, ప్రోగ్రాం అధికారి సంతోష్‌రెడ్డి మొక్కలు నాటారు.

కుభీర్: పార్డి(బి) గ్రామంలో ఎంపీపీ తూము లక్ష్మీబాయి మొక్కలు నాటారు. పీఏఎస్ కార్యాలయంలో సీవో క్రాంతికుమార్, బెల్గాం పాఠశాలలో హెచ్ఎం రాఘవేంద్ర ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మొక్కలను నాటారు.



కడెం: మొక్కలు నాటుతున్న ఎంపీపీ, సర్పంచ్



కుభీర్ మండలం పార్డి(బి)లో..



తానూరు: ఎల్వి పాఠశాలలో..

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం

- మహారాష్ట్రలోని నాయాగావ్ ఎమ్మెల్యే రాజేశ్‌పవార్

ముథోల్: వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర నాయాగావ్ ఎమ్మెల్యే రాజేశ్‌పవార్ జోస్యం చెప్పారు. మండల కేంద్రంలోని జీఎం గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న అధ్యక్షతన శనివారం నిర్వహించిన అసెంబ్లీ ప్రవాస యోజన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతూ ఎన్నికల్లో మళ్లీ గెలవాలని యత్నిస్తోందన్నారు. ప్రజలు కేసీఆర్‌ను ఓడిస్తారని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావుపటేల్, మోహన్‌రావుపటేల్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ముత్యంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సాయినాథ్, కోకన్వీనర్ సుమన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, మాజీ ఎంపీపీ సుభాష్‌జాదవ్, ఎంపీటీసీలు దేవోజీ భూమేశ్, లక్ష్మీనారాయణ, బీజేపీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌పవార్

నాయకులు మోహన్‌రెడ్డి, ఓమేశ్, తాటివార్ రమేశ్, సపటోళ్ల పోతన్న, విష్ణు, సురేశ్ పాల్గొన్నారు.

'ఉచిత పథకాలతో మోసం'

కడెం: తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ముఖేడ్ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఉచిత పథకాలతో ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. అనంతరం చిట్యాల్ గొండుగూడలో పర్యటించి ఆదివాసీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్, కిష్టయ్య, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టర్ కోసం పడిగాపులు

ఖానాపూర్: ఖానాపూర్, పెంబి మండలాల్లో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఆయన్ను కలిసేందుకు బాధితులు, పేదలు పడిగాపులు కాశారు. పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్లను శుక్రవారం కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు, పలువురు సిబ్బంది సందర్శించి సర్వే చేశారు. ఈ విషయమై కలెక్టర్‌ను కలిసేందుకు



పడిగాపులు కాస్తున్న పేదలు

స్థానిక కుమురంభీం చౌరస్తా వద్ద వేచిచూశారు. కానీ తిరుగు ప్రయాణంలో కలెక్టర్ వాహనాన్ని నిలపలేదని వారు వాపోయారు.

ప్రజల భద్రత కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్

తానూరు: ప్రజల భద్రత కోసమే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ఎల్.శ్రీను అన్నారు. పట్టణంలోని పిప్రికాలోని ఏరియాలో శనివారం వేకువజాము కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇళ్లముందు నిలిపి ఉన్న వాహనాలు, బైక్‌ల ధ్రువపత్రాలను ఎస్సైలు పూర్ణేష్, సందీప్ పరిశీలించారు. అన్ని కిరాణ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు



స్వాధీనం చేసుకున్న బైక్‌లు

లేని 7 ఆటోలు, 101 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖానాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో కలిసి క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కలీల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ, నాయకులు స్వప్న, సరోజ, నాగలక్ష్మి, సురేఖ, శోభ తదితరులు ఉన్నారు.

బల్లివాగును పరిశీలించిన కలెక్టర్

సాక్షి స్పందన

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్–కుసుంపూర్ గ్రామానికి మధ్యలో ఉన్న బల్లివాగును కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. 'వరదొస్తే రాకపోకలు బంద్' శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి స్పందించారు. వాగును స్థానిక సర్పంచ్ గోపాల్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్‌తో కలిసి సందర్శించారు. వంతెన లేక కొలాంగూడ పంచాయతీ పరిధిలోని కుసుంపూర్ గిరిజనులు ఎదుర్కొటున్న ఇబ్బందులను ప్రజాప్రతినిదులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఎర్వచింతల్‌లో పలు మొక్కలు నాటడంతో



బల్లి వాగును పరిశీలిస్తున్న కలెక్టర్

పాటు కొలాంగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. దేవునిగూడెం సమీపంలోని కడెం మండలం గంగపూర్ వంతెన పనులను పరిశీలించారు. సూపరింటెండెంట్ వంశీమాధవ్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా

వంతెన పనుల కోసం సర్వే

ఖానాపూర్: మండలంలోని రాజురా, చందునాయక్ తండా గ్రామాల మీదుగా పెంబి మండలంలోని మందపల్లి నుంచి పెంబికి వెళ్లే పల్కేరువాగుపై వంతెన నిర్మాణానికి అధికారులు శనివారం సర్వే చేపట్టారు. ఆర్అండ్‌బీ ఏఈ విజయలక్ష్మి ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తానూరు: భైంసా పట్టణంలోని సర్వేశ్వర విద్యామందిర్‌లో టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. హెచ్ఎం క్రునాల్ మందడ ఉన్నారు.

కొరిటికల్ పాఠశాలలో నో బ్యాగ్‌డే

మామడ: మండలంలోని కొరిటికల్ జెడ్పీ సెకండరీ పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాలు లేకుండానే పాఠశాలకు రాగా, విద్యార్థులకు నెంబర్‌గేమ్, పదాలపై అవగాహన, ఆంగ్లం పదాలతో ఆటలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

కదిలి ఆలయంలో పూజలు

దిలవార్‌పూర్: శ్రీ కదిలి మతాన్నపూర్ణ పాపహరేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. ఆయన వెంట నియోజకవర్గ నేతలు, ఆలయ కమిటీ చైర్మన్ నార్వడి వెంకట్రావు, నాయకులు ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న 'ఏలేటి'

దిలవార్‌పూర్: సాంగ్వి గ్రామంలో మాతాన్న పూర్ణేశ్వరి అమ్మవారి ఆలయ 3వ వార్షికోత్సవంలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శనివారం పూజలు చేశారు. కుటుంబ సమేతంగా హాజరైన ఆయన నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నేడు ప్రవాస్ అసెంబ్లీ యోజన

ఖానాపూర్: ప్రవాస అసెంబ్లీ యోజనలో భాగంగా ఆదివారం ఖానాపూర్ మండలంలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, అసెంబ్లీ కోకన్వీనర్ నందిరెడ్డి, అసెంబ్లీ ప్రవాస్ యోజన కోఆర్డినేటర్లు బుచ్చన్న, గిరి తెలిపారు. మస్కాపూర్ గ్రామంలోని సీఎంరావు గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10గంటలకు లబ్ధిదారులతో అసెంబ్లీ స్థాయి సమావేశంతో పాటు మధ్యాహ్నం పట్టణంలోని పలు వీధుల్లో బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమానికి నాందేడ్ జిల్లా ముఖెడ్‌కు చెందిన పార్టీ ప్రవాస్ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్‌తో పాటు ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హరినాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జానుబాయి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం స్థానిక శ్రీ రాజరాజేశ్వర గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు తెలిపారు. పార్లమెంటరీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ ప్రకాశ్ రాథోడ్ హాజరవుతారని పేర్కొన్నారు.

నేడు రథయాత్ర

కుభీర్: మండలానికి ఆనుకొని మహారాష్ట్రలోని పాలజ్ కర్రగణేశ్ మందిరం నుంచి తిరుపతి వరకు కొనసాగే కోటి హనుమాన్ చాలీసా మహాయజ్ఞం రథయాత్ర ఆదివారం ఉదయం 7గంటలకు ప్రారంభం కానుంది. భక్తులు పాల్గొనాలని గురుస్వామి పిరాజి కోరారు.

'గృహలక్ష్మి' సర్వే

నర్సాపూర్(జి): తురాటి గ్రామంలో శనివారం ఏవో జాదవ్ సాయికిరణ్ గృహ లక్ష్మి సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలు, ఇంటి స్థలాలను పరిశీలించారు. నాయకులు గోవింద్ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజు ఉన్నారు.

'అబ్కారీ సీఐపై ఆరోపణలు సరికాదు'

ఖానాపూర్: నిర్మల్ అబ్కారీ సీఐపై కొందరు ఆరోపణలు చేయడం సరికాదని ఖానాపూర్ గౌడసంఘం నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మల్బరీ సీడ్‌ఫాం సందర్శన

కడెం: నచ్చన్‌ఎల్లాపూర్‌లోని మల్బరీ సీడ్‌ఫాంను శనివారం ఖానాపూర్‌కు చెందిన విజేత పాఠశాల విద్యార్థులు సందర్శించారు.

జాన్సన్‌నాయక్ కలిసిన నాయకులు

కడెం: బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్‌ను శనివారం ఆయన నివాసంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జీవన్‌రెడ్డి కలిశారు. సతీశ్, లచ్చన్న, ఇందూర్, సాగర్, హాసీబ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కుంటాల: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ సీనియర్ నాయకుడు విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఓలా గ్రామంలో పలువురు శనివారం కాంగ్రెస్‌లో చేరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కుంటాల: మండలంలోని ఓలా ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జమీల్ అహ్మద్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పీఆర్టీయూ నాయకులు పాఠశాలలో ఆయన్ను శనివారం సన్మానించారు. ఉత్తమ సేవలు అందిస్తేనే గుర్తింపు లభిస్తుందని మండల అధ్యక్షుడు అంబకంటి సతీశ్‌కుమార్ అన్నారు. ఉపాధ్యక్షుడు ఈరవత్రి నరేశ్‌కుమార్, హెచ్ఎం సునీల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సక్రపు గజేందర్, తాటి సోమేశ్వర్, వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశల ధర్నా



నిర్మల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశలు



భైంసా: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశకార్యకర్తలు



కుంటాల: తహసీల్దార్ ఎజాజ్‌ఖాన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశలు

నిర్మల్‌చైన్‌గేట్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశవర్కర్లు జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో ఫిక్స్‌డ్ వేతనం అందజేస్తున్నా తెలంగాణలో ఇవ్వడం లేదన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పి.గంగమణి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ఆశవర్కర్ల సేవలందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీఎచ్ చంద్రకళ, భాగ్యలక్ష్మి, రామలక్ష్మి, ఇంద్ర, రాధ, స్రవంతి, వర్ణమాల పాల్గొన్నారు.

భైంసా: కనీస వేతనం చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు శనివారం భైంసా పట్టణ ఆశ కార్యకర్తలు వినతిపత్రం అందించారు. మౌనిక ఉజ్వల, సులోచన, ప్రేమలత ఉన్నారు.

కుంటాల: పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనాలు ఇప్పించాలని కోరుతూ తహసీల్దార్ ఎజాజ్ ఖాన్ కు ఆశకార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. ఆశలు ఇంద్రమాల, శ్రీలత, నాగలక్ష్మి, విజయ, గంగామణి, సుజాత, దేవకి, మమత, శకుంతల, సురేఖ, ప్రతిభ, సులోచన, రేఖారాణి పాల్గొన్నారు.

సారంగపూర్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశలు ఆందోళన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు పద్మ ఉన్నారు.

ఖానాపూర్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశవర్కర్లు ధర్నా చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. ఆశవర్కర్లు కమల, స్వాతి, గంగమణి, సుప్రియ, విజయ, సంధ్య, త్రివేణి, నర్మద తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: తహసీల్దార్ మోతీరామ్‌కు మండల ఆశ కార్యకర్త సంఘం అధ్యక్షురాలు ఆనందకుమారి, ఆశలు వినతిపత్రం అందజేశారు. గోదావరి, సబిత, సుజాత, సునీత, దేవపాల, గంగామణి ఉన్నారు.

ముథోల్: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ తహసీల్దార్ అతిక్‌ఉద్దిన్‌కు మండల ఆశవర్కర్లు వినతిపత్రం అందజేశారు. ముథోల్, బాసర మండల ఆశవర్కర్లు విజయలక్ష్మి, రాధ, ఇంద్ర, సుజాత, లత, సులోచన, అఫ్షరీ, సవిత తదితరులు పాల్గొన్నారు.

పెంబి: ఆశలకు గౌరవవేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మంచికంటి లక్ష్మణ్, ఆశలతో కలిసి తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశలు వినోద, మమత, సువర్ణ, లావణ్య, ప్రేమలత, అరుణ, కల్పన, జ్యోతి ఉన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల సమ్మెకు సంఘీభావం

నిర్మల్‌చైన్‌గేట్: వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. గత 20 రోజుల నుంచి సెకండ్ ఏఎన్ఎంలు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం నిర్వహిస్తున్న సమ్మె కార్యక్రమాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా కమిటీ, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా కమిటీ ఆశకార్యకర్తలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు చంద్రకళ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వర్ణమాల, రాధ స్రవంతి పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

లోకేశ్వరం: అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని భైంసా ఆర్డీవో కోమల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓటరు నమోదు కేంద్రంలోని పోలింగ్ బూత్ కేంద్రాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు. వచ్చే నెల 3,4 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు ఉంటుందన్నారు. తప్పులు లేకుండా ఓటరు నమోదు చేయలన్నారు. తహసీల్దార్ మోతీరాం, ఆర్ఐ బాలకిషన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి ఉన్నారు.

ముథోల్: మండల కేంద్రంలో శనివారం ఓటర్ నమోదు డ్రైవ్ నిర్వహించారు. ఓటు హక్కును పొందే వారికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేశారు. ముథోల్‌లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న భైంసా ఆర్డీవో

నర్సాపూర్(జి): అర్హులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ గజానన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎల్వోలు ఆదివారం, సెప్టెంబర్ 2,3 తేదీల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

కల్యాణం కమనీయం



నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని దేవరకోట దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం శనివారం కమనీయంగా జరిగింది. పండితుల వేద మంత్రోచ్చరణలతో కల్యాణాన్ని జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో నిధుల దుర్వినియోగం

పెంబి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం అర్ధరాత్రి వరకు జరిగిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నామమాత్రంగా ముగించారు. 2020–23 ఆర్థిక సంవత్సరంలో రూ.5.40 కోట్లకు సంబంధించి పనులకుగాను గ్రామాల వారీగా తనిఖీ బృందం డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మికి చదివి వినిపించారు. తనిఖీలో భాగంగా దాదాపు రూ.82 లక్షల పనుల్లో నిధుల దుర్వినియోగమైనట్లు వెల్లడించారు. దీనికి సంబంధించి టీఏ అంజయ్యను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు రూ.12.49 లక్షల సంబంధించి ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు రికవరీకి ఆదేశించారు. హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, తనిఖీ బృందం, టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.